రైతులకిచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి

- మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇవ్వాలి
- అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రాల్లో రైతుదీక్ష
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఆగ్రహం

జనగామ రైతు దీక్షలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ జమున

జనగామ, (నమస్తే తెలంగాణ)/స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి రూరల్, ఏప్రిల్ 6 : ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే నెరవేర్చాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు శనివారం జనగామలోని ఆర్టీసీ చౌరస్తా, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన దీక్ష చేపట్టారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అమలు చేయాలన్నారు. రైతుబంధు సాయం అందని కర్షకుల ఖాతాల్లో నగదు జమ చేయాలని, కౌలు రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి మద్దతు ధర అందించడంతోపాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల సాగునీరు అందక పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు రూ.25వేల చొప్పున పరిహారం అందించాలన్నారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడిచినా హామీలను పూర్తి చేయని కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే రైతు పొట్టకొడుతున్నదని, మండుటెండల్లో రైతులకోసం కేసీఆర్ పొలాల్లోకి వెళ్తుంటే మంత్రులు క్రికెట్ చూస్తున్నారని ఎమ్మెల్యే పల్లా ఎద్దేవా చేశారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని వంద రోజుల్లో ఆగం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో 96లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే ఇప్పుడు 3కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తున్నదని, ఇదంతా ఊరికనే సాధ్యమైందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేస్తున్న నాయకులు కేసీఆర్ వల్లే ఇంత దిగుబడి పెరిగిందన్న సంగతి తెలియదా? అన్నారు. రైతుబంధు సాయం అందరికీ ఇవ్వకపోవడంతో అనేక మంది అప్పులు తెచ్చి సాగు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వ మొద్దునిద్ర వదిలించేందుకే దీక్షలు చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 200 మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఎండిన ప్రతి గింజ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అన్నారు. దీంతో రైతులు దుర్భర పరిస్థితిలో ఉన్నారని పల్లా ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలంబాట పేరుతో జనగామ, సూర్యాపేట, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల్లో పర్యటించి రైతుల కష్టాలను స్వయంగా చూసి ఆవేదన చెందారన్నారు. కాంగ్రెస్ పరిపాలన అవగాహన రాహిత్యం వల్ల రాష్ట్రంలో ఈ పరిస్థితి వచ్చిందని రాజేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ ఆధ్వర్యంలో సాగునీటి కోసం కాళేశ్వరంతోపాటు చిన్నచిన్న ప్రాజెక్టులు కట్టడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని గుర్తుచేశారు. ప్రభుత్వంపై పోరాడేందుకు ఎలాంటి తెగింపుకైనా రైతాంగం సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే పల్లా పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ధాన్యానికి గిట్టుబాటు ధర ఎంత ఉండేది? ఇప్పుడు ఎంతకు కొంటున్నారో ధర తగ్గడం వెనుక కారణాలను రైతులు గమనించాలన్నారు. తెలంగాణ రైతుల చెమట దళారులు, ఢిల్లీ పెద్దల పాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పోరాటంతో ప్రభుత్వం దిగివస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డిలనే తరిమికొట్టిన కేసీఆర్‌కు చిల్లర నాయకులను తరమడం పెద్ద పని కాదన్నారు. రైతుల కోసం ఎన్నికల నిబంధనలను పక్కన పెడదామని కేసీఆర్ చెప్పినా ప్రభుత్వానికి పట్టింపు లేదని మండిపడ్డారు. అధికారం మూర్ఖుల చేతుల్లోకి వెళ్లిందని, కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి ఉన్నా ఏం చేయలేని చేతగాని అసమర్థ ప్రభుత్వం రావడం దురదృష్టకరమన్నారు. కేసీఆర్‌ను బద్నాం చేసి బీఆర్ఎస్‌ను ప్రజల నుంచి దూరం చేసేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు మీద కాంగ్రెస్ దుష్ప్రచారం చేసిందన్నారు. రైతులకు నీళ్లిచ్చే పరిస్థితి ఉన్నా.. కావాలనే పిల్లర్లు కుంగాయని ప్రచారం చేశారని అన్నారు. రాష్ట్రంలో సాగు, తాగునీటి సమస్యపై ఇప్పటివరకూ సమీక్ష జరగలేదన్నారు. టాంకర్లతో నీటిని తరలించి పొలం కాపాడుకునేందుకు రైతులు అగచాట్లు పడుతున్నారని ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో వసూలుచేసి ఢిల్లీలో ముడుపులు కడుతున్నారని ఆరోపించారు. ఇది ప్రజా సమస్యలు పట్టని బరి తెగింపు ప్రభుత్వం, ఇటువంటి దుర్మార్గపు ప్రభుత్వంపై జనగామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని పల్లా పిలుపునిచ్చారు. జనగామలో నిర్వహించిన దీక్షలో జడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు గిరబోయిన భాగ్యలక్ష్మి, పోకల జమున, జనగామ ఎంపీపీ మేకల కళింగరాజు, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, బీఆర్ఎస్ కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, వాంకుడోత్ అనిత, తాళ్ల సురేశ్‌రెడ్డి, దయాకర్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు గౌస్ పాషా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరిగౌడ్, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, సీనియర్ నాయకులు పసుల ఏబెల్, బండ యాదగిరిరెడ్డి, ఇర్రి రమణారెడ్డి, పెద్ది రాజిరెడ్డి, గద్దల నర్సింగరావు, గజ్జెల నర్సిరెడ్డి, రావెల రవి, భూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ముద్దసాని వెంకట్‌రెడ్డి, తిప్పారపు విజయ్, ఉల్లెంగుల దిలీప్, దేవునూరి సతీశ్, జూకంటి శ్రీశైలం, సేవెల్లి మధు, శ్రీధర్‌రెడ్డి, పెంబర్తి రాజు, రామకృష్ణ, గంగాభవాని, ఎడ్ల రాజు, మామిడాల రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పదవికి కడియం రాజీనామా చేయాలి : పల్లా

బీఆర్ఎస్ కారు గుర్తుపై స్టేషన్‌ఘన్‌పూర్‌లో గెలిచిన కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దమ్ముంటే కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలువాలని సవాల్ విసిరారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ నేతృత్వంలో నిర్వహించిన దీక్షలో పల్లా మాట్లాడుతూ స్థానికంగా వంద పడకల దవాఖాన పనులు ప్రారంభం కాకుండా కడియం శ్రీహరి అడ్డుకున్నారని విమర్శించారు. అధికార దాహంతో అధికార పార్టీలోకి మారిన కడియం ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ నుంచి ఎంతమంది వెళ్లిపోయినా ఎలాంటి నష్టం లేదని, పార్టీ కార్యకర్తలకు తాము అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్ బాబు, రహదారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టు శ్రీను, రాష్ట్ర యువజన నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, వేలేరు జడ్పీటీసీ చాడ సరిత, లింగాలఘనపురం ఎంపీపీ చిట్ల జయశ్రీ, పార్టీ రఘునాథపల్లి, ధర్మసాగర్, వేలేరు, జఫర్‌గఢ్ మండలాల అధ్యక్షులు వారాల రమేశ్, మునిగల రాజు, నర్సింగ రావు, జయపాల్‌రెడ్డి కూడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, పార్టీ మాజీ మండల అధ్యక్షులు అక్కనపల్లి బాలరాజు, మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం ధర్మసాగర్ మండల మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, ఇనుగాల నర్సింహారెడ్డి, తాళ్లపల్లి జగన్నాథం, మడ్లపల్లి సునీత, ఉడుగుల భాగ్యలక్ష్మి, మాజీ సర్పంచ్ అనుమాల మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ పొన్న రంజిత్, తాళ్లపల్లి జగన్నాథం, ఆకారపు అశోక్, రాజన్‌బాబు, జయపాల్‌నాయక్ పాల్గొన్నారు.

అబద్ధాలతో అధికారంలోకి.. : మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్యపెడుతున్న అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వ నిజ స్వరూపాన్ని ప్రజల్లో చర్చకు పెట్టాలని జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలైన రూ.2లక్షల రుణమాఫీ, 24 గంటల నాణ్యమైన కరెంటు, రూ.15వేల రైతు భరోసా, ధాన్యానికి రూ.500 బోనస్, పింఛన్లను రూ.4వేలకు పెంపునకు సంబంధించిన అంశాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని, ప్రశ్నించిన ప్రజలను మంత్రులు, ఎమ్మెల్యేలు దబాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగెస్ హయాంలో కరువుతో వలసలు పోతే తెలంగాణ వచ్చిన తర్వాత వలసలు వాపస్ వచ్చేలా చేసిన ఘనత కేసీఆర్‌ది కాదా? అని ఆయన ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో 45రోజుల లాక్‌డౌన్‌లో రూపాయి ఆదాయం లేకున్నా అన్ని బిల్లులు ఆపి పంట సీజన్‌కు ముందే రైతుబంధు డబ్బులు వేశామని గుర్తుచేశారు. రైతు భరోసా కేవలం 5 ఎకరాల వరకే వేశారని, ధాన్యానికి రూ.500 బోనస్, మహాలక్ష్మి పథకంలో మహిళలకు నెలకు రూ.2,500, ఆసరా పింఛన్లు రూ.4వేలకు పెంచకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు ఎట్లా అడుగుతారని ప్రశ్నించారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

సమీక్షలో మాట్లాడుతున్న బీ గోపి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 6 : వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్, జిల్లా తాగునీటి ప్రత్యేక అధికారి బీ గోపి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. గోపి మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భూగర్భ జలాల నీటిమట్టం నాలుగేళ్లలో రాష్ట్రంలో 13.42 నుంచి 6.22 మీటర్లకు పడిపోయిందని పేర్కొన్నారు. గ్రామాల్లో చేతిపంపులు, బోర్‌వెల్స్, ఇతర తాగునీటి వనరులను గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని గోపి సూచించారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారంలో రెండు గ్రామ పంచాయతీలను ఎంపీడీవోలు పర్యవేక్షించాలని, మండల, గ్రామ స్థాయిలో సమీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఎస్డీఎఫ్‌కు సంబంధించి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, ఇన్‌చార్జి డీపీవో అనిల్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న రెండు ఆటోలు సీజ్

లింగాలఘనపురం, ఏప్రిల్ 6 : మండలంలోని నెల్లుట్ల వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న రెండు ఆటోలను శనివారం సీజ్ చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. గ్రామానికి చెందిన ప్రశాంత్, శ్రీకాంత్ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నారని వెల్లడించారు. దీంతో ఆటోలను సీజ్ చేసినట్లు వెల్లడించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణ చేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

విద్యుదాఘాతంతో కాంట్రాక్ట్ జేఎల్ఎం మృతి

పాలకుర్తి రూరల్, ఏప్రిల్ 6: విద్యుదాఘాతంతో కాంట్రాక్ట్ జూనియర్ లైన్‌మెన్(కట్టర్) మృతిచెందిన ఘటన మండలంలోని తీగారంలో శనివారం జరిగింది. ఎస్సై మోడెం సాయిప్రసన్న కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తీగారానికి చెందిన బైకాని శ్రీశైలం(31) విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ జేఎల్ఎంగా విధులు నిర్వర్తిస్తున్నాడు. శనివారం వల్మిడిలో ఓ రైతు వ్యవసాయ భూమిలోని ట్రాన్స్‌ఫార్మర్ పనులు చేయడానికి ఎల్‌సీ తీసుకున్నాడు. వావిలాల ఎల్‌సీ తీసుకోకుండా ట్రాన్స్‌ఫార్మర్‌పై మరమ్మతులు చేస్తుండగా షాక్ వచ్చి మృతిచెందాడు. మృతుడి భార్య బైకాని రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మోడెం సాయి ప్రసన్నకుమార్ తెలిపారు. ఇదిలా ఉండగా ఏఈ స్వప్రయోజనాల కోసం లైన్‌మెన్, లైన్ ఇన్‌స్పెక్టర్ లేకుండానే ఎల్‌సీ ఇచ్చి తన భర్త మృతికి కారణమయ్యాడని మృతుడి భార్య రాణి ఆరోపించింది.

PUBLIC NOTICE

General Public is hereby informed that my clients **Sri. Dara Papi Reddy** and **Sri Koya Satish** has already entered into an Agreement of Sale with **S.R.Satish Kumar,** S/o. S.H.Ranganatham, R/o **Kapra Mandal, Medchal Malkajgiri District** for purchase of Agricultural land admeasuring **0.26 guntas,** in **Sy.No: 353/C,** Situated at **Palakurthy Village and Mandal, Jangoan District** and the my clients already paid substantial sale consideration to S.R.Satish Kumar and he also handed over the original title document sale deed No. **449/2023.** My clients came to know that S.R. Satish suppressing the Agreement of Sale with my clients trying to sell the above mentioned property to the third parties.

That the General Public is hereby warned, not to deal or not to purchase the above property from S.R. Satish Kumar in any manner and if they are doing so that will be on their sole risk and peril.

Sd/ **K.V.REDDY ADVOCATES**
Shop. No.5, Amit Apartments, Defence Colony, Sainikpuri, Secunderabad-500094.
Mobile: 9885626699.

డీపీవో ఆఫీస్ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 6 : డీపీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ జే నాగరాజుపై అధికారులు చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం జిల్లా ప్రతినిధి యాసారపు కరుణాకర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని 12 ఎంపీడీవో కార్యాలయాల్లో ఈ-పంచాయతీ ఆపరేటర్లుగా విధులు నిర్వర్తిస్తున్న 16 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల కనీస వేతనం పెంచాలని కోరారు. ఎంపీడీవో కార్యాలయాల్లో 26 మంది ఉద్యోగులు ఈ-పంచాయతీ ఆపరేటర్లుగా విధులు నిర్వర్తిస్తున్నందున కనీస వేతనం అమలు చేయాలని కోరారు. డీపీవో ఆఫీస్‌లో అవినీతిపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★Wardens (Female)-4, Telecallers-2, Attractive Salary for deserved candidates. Contact: SUVIDYAA Jr. College, for girls, Nakkalagutta, HNK, Cont: 8885599155, 8885599166, NTW-323235

★**Wanted Agents, Associates** Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253. NT-311882

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-311821

ఆదిత్య శ్రీ రియాల్టర్స్ & డెవలపర్స్

★మీకు సంబంధించిన ఖాళీ స్థలాలను గానీ, ఇళ్ళ స్థలాలను గానీ, వ్యవసాయ స్థలాలను గానీ మాకు డెవలప్‌మెంట్‌కి ఇవ్వండి మీరు ఆశించినంత పొందండి సంప్ర: 9394326111, 7981174745. NTW-323036

PLOT FOR SALE

★**HMDA Approved Affordable** Plots for Sale Near AIIMS, Bibi Nagar, 160 to 200 Sq.yds. Contact: 6300623310, 6302061711. NT-721

FLAT FOR SALE

★**Ready to move: 3BHK Flats** for Sale, 1900 Sft. @ Medipally Near Warangal Highway. Contact: 6300623310, 6302061711. NT-719

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043. NTW-323227

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ఎండిన పంటలు చూపించేందుకు నేను సిద్ధం.. అత్తాకోడళ్లు సిద్ధమా?

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి సవాల్

'పాలకుర్తి నియోజకవర్గంలో ఎండిన పంటలు చూపించేందుకు తాను సిద్ధం.. అత్తాకోడళ్లు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఇందుకు సిద్ధమా.. ' అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సవాల్ విసిరారు. శనివారం పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో నిర్వహించిన రైతు నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు. పాలకుర్తి నియోజక వర్గంలో పంటలు ఎండిపోలేదని అత్తాకోడళ్లు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి ముందు చూపు లేకపోవడం, నిర్లక్ష్యంతోనే అనేక గ్రామాల్లో పంటలకు సాగునీరందక ఎండిపోయాయని విమర్శించారు. గోదావరి జలాలు విడుదల చేయకపోవడంతో చెరువుల్లో చుక్క నీరు లేదన్నారు. సీఎంగా రేవంత్‌రెడ్డి పదవి చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో 216 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఎర్రబెల్లి చెప్పారు. ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధాన్యం క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని, అవసరమైతే దీనిపై ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని కోరారు. కాంగ్రెస్ మోస పూరిత హామీలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు వివరించాలన్నారు. హామీలు అమలయ్యే వరకు పోరాటం చేయాలన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో అన్నదాతలు ఆనందంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో రైతులు కష్టాల్లో ఉంటే సీఎం, మంత్రులు క్రికెట్ మ్యాచ్‌లు చూడడం దురదృష్టకరమన్నారు. ఆనంతరం పార్టీ కార్యాలయంలో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా రేవంత్‌రెడ్డి మోసపు మాటల వీడియో క్లిప్పింగులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్ఎస్ పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, రాయపర్తి, తొర్రూరు, పెదవంగర మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, తీగల దయాకర్, సిందె రామోజీ, నర్సింహా నాయక్, సీతారాములు, ఈదూరు ఐలయ్య, పాలకుర్తి, తొర్రూరు జడ్పీటీసీలు పుస్కూరి శ్రీనివాస్‌రావు, మంగళంపల్లి శ్రీనివాస్, రంగుకుమార్, శ్రీరాం సుధీర్‌కుమార్, పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేశం, బిల్లా సుధీర్‌రెడ్డి, పేరం రాము, కేతిరెడ్డి సోమనర్సింహారెడ్డి, కుర్ర శ్రీనివాస్, ధరావత్ గాంధీనాయక్, ఎల సుందర్, వంగ అర్జున్, వెన్నమనేని శ్రీనివాస్‌రావు, దీకొండ వెంకటేశ్వర్‌రావు, ముస్కు రాంబాబు, చింత రవి, మాచర్ల ఎల్లయ్య పాల్గొన్నారు.


పాలకుర్తి రైతు దీక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 6 : ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం చేపట్టిన స్వీప్ ప్రచార కార్యక్రమాలపై అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్ సింగ్‌తో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. కళాశాలల్లో ఆసక్తిగల విద్యార్థులను స్వీప్ కార్యక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్లుగా గుర్తించాలని కోరారు. ఓటు హక్కు వినియోగంపై 5కే రన్, రంగోలి, ఇంటింటి ప్రచారం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో యువ ఓటర్ల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. జడ్పీ సీఈవో అనిల్ కుమార్, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మాదిగలకు కాంగ్రెస్ అన్యాయం

నర్మెట, ఏప్రిల్ 6: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్సీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీరని అన్యాయం చేసిందని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిశోర్ ఆరోపించారు. ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా నర్మెటలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. గద్దల కిశోర్ మాట్లాడుతూ దశాబ్దాల తరబడి పార్టీని నమ్ముకున్న వారికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రాధాన్యమివ్వలేదన్నారు. నాగర్‌కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో ఎస్సీల్లో 75 శాతం ఉన్న మాదిగలకు ఒక్క స్థానం కూడా కేటాయించలేదన్నారు. ఇప్పటికైనా మాదిగలకు రెండు స్థానాలైనా కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్, రాష్ట్ర నాయకులు చుంచు రాజు, నాయకులు కంతి చరణ్‌కుమార్, బీజేపీ నాయకులు మెతుకు సిద్ధులు, చెవుల రాజు, కొర్ర సాయినాథ్ పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ తరగతులు రేపు ప్రారంభం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 6 : జిల్లాలో గ్రూప్ 1, 2, 3, 4తోపాటు ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో అందించే ఉచిత శిక్షణ తరగతులు సోమవారం నుంచి ప్రారంభమవుతాయని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే దయానందరాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సోమవారం ఉదయం 9 గంటల నుంచి శిక్షణ తరగతులు ఉంటాయని ఆమె పేర్కొన్నారు.

సర్కారు నిర్లక్ష్యంతోనే అందని సాగునీరు

బీఆర్ఎస్ నేత పల్లా సుందర్‌రాంరెడ్డి

దేవరుప్పుల, ఏప్రిల్ 6: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్